క్లుప్తంగా

నేడు వైఎస్సార్‌టీపీ కార్యాలయం ప్రారంభం

ఆమనగల్లు: మాడ్గుల మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్‌టీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆపార్టీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి వైఎస్సార్‌టీపీ కల్వకుర్తి ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలోహాజరుకావాలని వారు కోరారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల సత్తా



మెడల్స్, సర్టిఫికెట్లతో చిన్నారులు

తుర్కయంజాల్: విశాఖపట్నంలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఈనెల 3,4,5 తేదీల్లో నిర్వహించిన 6వ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మునగనూర్ ప్రీమియర్ మార్షల్ ఆర్ట్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జోష్ణ, అభిలాష్, రాఘవరెడ్డి, విక్రమ్, అమన్ అసుతోష్ కరాటేలోని పలు విభాగాల్లో మెడల్‌లను సాధించినట్లు కరాటే మాస్టర్ సుదర్శన్ తెలిపారు. వారిని ఆదివారం సన్మానించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: పల్లెల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ గోపాల్‌తో కలిసి జెడ్పీటీసీ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేశ్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు బాలకృష్ణ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, వార్డు సభ్యులు పవన్, మల్లేశ్, రవి, మానస, గిరి, అలివేలు, ప్రమీల, యాదగిరి, చందు, సాయికుమార్, శివలింగం, అంజి ఉన్నారు.

అబ్బాస్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న మల్లేశ్, నాయకులు

యాచారం: మండల కేంద్రంలోని అబ్బాస్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నేత క్యామ మల్లేశ్, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిర్వాహకులు ఎండీ.గౌస్ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలాగే కొత్తపల్లి గ్రామంలోని బొక్కల కంపెనీని మూసేయాలని గ్రామస్తులు చేస్తున్న ఆందోళనకు క్యామ మల్లేశ్ సంఘీభావం ప్రకటించారు. ప్రజల వ్యతిరేకతను ప్రభుత్వం గౌరవించాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ఉపాధి కల్పనే లక్ష్యం

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

మాడ్గుల: నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యంతో పాటు ఉపాధి కల్పననే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాత్రాంతండా, కొర్రతండాలో ఆదివారం ఆయన పర్యటించారు. కాత్రాంతండా, కొర్రతండాల గిరిజనుల కోరిక మేరకు స్థానికంగా ఆర్వో ప్లాంటు ఏర్పాటు, నూతన ఆలయాల నిర్మాణం, యువకులకు క్రీడా సామగ్రి అందజేస్తానని రాఘవేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హంసరాంలాల్, ఉపసర్పంచ్ అశోక్, మాజీ సర్పంచ్ చందర్, మాజీ ఉపసర్పంచ్ దశరథ్, నాయకులు నంద్యా, శంకర్, బిచాని, పూర్యా, మంజుల, సికిందర్, కిషన్, సురేశ్‌నాయక్, దీప్లా పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి: డీవైఎఫ్ఐ

మంచాల: యువత రాజకీయాల్లోకి రావాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మంచాల మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన డీవైఎఫ్ఐ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశంలో నిరుద్యోగం, అవినీతి పెరిగిపోయాయన్నారు. దేశంలో అవినీతి, అక్రమాలు అరికట్టాలంటే సమసమాజం స్థాపించాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రామకృష్ణ, స్వామి, నాయకులు యాదయ్య, శ్యాంసుందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగానికి అధిక ప్రాధాన్యం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కడ్తాల్: క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: క్రీడా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని కడ్తాల్ మండలం రేఖ్యతండాలో జిలాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌తో కలిసి ఎమెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక వికాసంతో పాటు ఒత్తిడిని జయించవచ్చని అన్నారు. విద్యార్థులు, యువకులు చదువుతో పాటు క్రీడలపై దృష్టిసారించాలని కోరారు. గ్రామీణస్థాయి క్రీడాకారులకు స్వచ్ఛంధ సంస్థలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సాహం అందించాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని.. క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హరిచంద్, సాయిలు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, ఎంపీటీసీలు ప్రియ, మంజుల, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యా, నాయకులు నరేశ్, కోట్యా, శంకర్, వినోద్ తదితరులు ఉన్నారు.

కోళ్లదాణాకు మంచి డిమాండ్..

తలకొండపల్లి: కోళ్ల దాణాకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని జంగారెడ్డిపల్లిలో విష్ణు సహస్ర ఆగ్రోస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో కోళ్ల దాణా పరిశ్రమ కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే జెడ్పీటీసీ వెంకటేశ్, వైఎస్సార్‌టీపీ కల్వకుర్తి ఇన్‌చార్జి అర్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసురెడ్డి, స్థానిక సర్పంచ్ వరలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రొప్రైటర్స్ రంగరాజు, బీఎస్ఎన్ రాజు, ఎంపీపీ తిర్మని నిర్మల, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నర్సింహ, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ నర్సింహ, సర్పంచ్‌లు వరలక్ష్మి, శ్యాంసుందర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, వెంకట్రాంరెడ్డి, శివశంకర్‌రెడ్డి, గణేషుగుప్తా, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి నిర్మాణానికి నిధులివ్వండి

ఎమ్మెల్సీ కసిరెడ్డికి కేఎస్ఆర్ సేవాదళం వినతి



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న నేతలు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి భవనం శిథిలావస్థకు చేరుకుందని.. వెంటనే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కేఎస్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా కోరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కేఎస్ఆర్ సేవాదళం ఆధ్వర్యంలో నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని ప్రభుత్వం ఇటీవల కమ్యునిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేసిందని అయితే ఈ మేరకు ఇంకా సౌకర్యాలు కల్పించలేదని వివరించారు. అప్‌గ్రేడ్ చేసిన ఆస్పత్రికి వెంటనే నూతన భవనం నిర్మించాలని వారు కోరారు. ఆమనగల్లు పట్టణంలో పలు కాలనీలలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. సభ్యులు కండె వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మాడ్గుల: మండలంలోని అవురుపల్లి గ్రామంలో ఆదివారం ఓనస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. హైదరాబాద్‌లోని చంపాపేట ఓనస్ ఆస్పత్రివారు అవురుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సర్పంచ్ బాలమోని అలివేలు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 106 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యనిపుణు లు డా.యాదయ్యగౌడ్, డా.శేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి రెండవ ఏఎన్ఎంల వినతి



ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రెండవ ఏఎన్ఎంలు

ఇబ్రహీంపట్నం: రెండవ ఏఎన్ఎంగా పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఆదివారం వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఎం సంఘం జిల్లా నాయకురాలు పద్మ మాట్లాడుతూ.. రెండవ ఎఎన్ఎంలుగా పనిచేస్తున్న మా ఉద్యోగాలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, పని భారం తగ్గించాలన్నారు. అసెంబ్లీలో తమ సమస్యలను ప్రస్తావించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య, మండల కార్యదర్శి చింతపట్ల విజయ్‌కుమార్, ఏఎన్ఎం నాయకురాలు రాధ, శకుంతల, భాగ్యలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీకి చెందిన బాలం కృతిక, బాలం అఖిలేశ్‌కు రూ.2 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి సిఫారసు మేరకు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్‌గౌడ్, కౌన్సిలర్లు మహేందర్, కోల నాగేష్ పాల్గొన్నారు.

సెంట్రింగ్ కార్మికుల సంక్షేమానికి కృషి

మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రతాప్‌రెడ్డి, నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని ఇబ్రహీంపట్నం మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం మండలంలోని ఎల్మినేడు గ్రామంలో శ్రీ వేంకటేశ్వర భవన నిర్మాణ (సెంట్రింగ్) కార్మిక సంఘం కార్యకర్తల సమావేశం ఆదివారం ఎల్మినేడు గ్రామంలో జరిగింది. ఈ సమావేశం అనంతరం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా బీమా సౌకర్యం కల్పించిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాయకత్వంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జంగయ్య, ఉపాధ్యక్షుడు భాష, కోశాధికారి ఐలయ్య, సెక్రెటరీ రమేష్, జనరల్ సెక్రెటరీ మల్లేశ్, వ్యవస్థాపకులు జంగయ్య, నారయణ, కార్మికులు పాల్గొన్నారు.

బొక్కల కంపెనీపై ఎమ్మెల్యే మౌనం వీడాలి

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు

యాచారం: టీఆర్ఎస్ సర్కార్‌కు ప్రజల ప్రాణాలంటే లెక్కేలేదని.. ప్రజలు వ్యతిరేకిస్తున్న బొక్కల కంపెనీ విషయమై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మౌనంగా ఎందుకున్నారో మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మండిపడ్డారు. కొత్తపల్లి-తక్కళ్లపల్లి గ్రామాల మధ్యన కాలుష్యం, దుర్వాసన వెదజల్లుతున్న బొక్కల కంపెనీని మూసేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజులుగా స్థానికులు చేపట్టిన నిరాహార దీక్షకు ఆదివారం రంగారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సర్కార్‌కు ప్రజల ప్రాణాలతో అవసరం లేదు ఫార్మాసిటీ, మైనింగ్ జోన్, కాలుష్య పరిశ్రమల ద్వారా ఆదాయం పెంచుకోవడంపైనే దృష్టి ఉందని అన్నారు. అధికార పార్టీ పెద్దల అండదండలతోనే ఈ గ్రామంలో బొక్కల కంపెనీ నడుస్తోందని ఆరోపించారు. అధికార పార్టీ పెద్దల అండదండలతోనే ఈ గ్రామంలో బొక్కల కంపెనీ నడుస్తుందని అన్నారు. కంపెనీలో పశుమాంసం, కళేబరాలు బొక్కలతో కూడిన ఆయిల్ తయారు చేస్తుండటం స్వయంగా అధికారులు పరిశీలించినా ప్రభుత్వానికి మూసేయాలనే ఆలోచన రాకపోవడం శోచనీయమని అన్నారు. బొక్కల కంపెనీ మూసేయాలనే ప్రజలు చేస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ, తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుండాలు, కొత్తపల్లి ఉపసర్పంచ్ జగన్, నాయకులు రనీ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మంచాలలో ఐ-శాట్ మోడల్ పరీక్ష

మంచాల: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యం దిశగా సాగాలని వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భిక్షపతి అన్నారు. ఆదివారం వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచాలలో 10వ తరగతి విద్యార్థులకు ఐ-శాట్ మోడల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. పరీక్షలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి ట్యాబ్, రెండవ బహుమతి స్మార్టు ఫోన్, మూడవ బహుమతి రూ.5వేలు నగదు అందజేస్తామన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్‌కు చెందిన మద్దూరి నర్సమ్మ (62) అనారోగ్యానికి గురై ఆదివారం మృతి చెందింది. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్, సర్పంచ్ శ్రీశైలం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. రూ.6000 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పడకల్‌కు చెందిన జంగమ్మ (66) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్‌శంకర్‌నాయక్, వెంకటేశ్, యాదయ్య, నర్సింహ, లింగయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి..

అబ్దుల్లాపూర్‌మెట్: మండలంలోని కవాడిపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది చింతల నర్సింహ మృతదేహానికి ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్ నివాళి అర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిత్తారి, లక్ష్మీనారాయణ,మధుసూదన్‌రెడ్డిపాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

బీఆర్ఎస్ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

మంచాల: నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ప్రగతి నివేదన యాత్ర చేపట్టానని బీఆర్ఎస్ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండలంలోని కొర్రవాణితండా, ఆంబోత్ తండాలో ప్రగతి నివేదన యాత్ర కొనసాగింది. ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొర్రవాణి తండాలో శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రగతి నివేదన యాత్రకు ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథాకాలు అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ చంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, ఎంపీపీ నర్మద, నాయకులు భద్రీనాథ్ గుప్తా, సుకన్య, జంగారెడ్డి, సికిందర్‌రెడ్డి, రవి, భిక్షునాయక్, బాలు, కస్నానాయక్, జానీపాష, బొట్టు ప్రవీన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

మాడ్గుల: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని అవురుపల్లిలో ఆదివారం గోలి శ్రీనివాస్‌రెడ్డి అభిమానులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి గోలి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీనివాస్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్, సర్పంచ్ గోరటి శ్రీను, బీఆర్ఎస్ నాయకులు రాములు, యాదయ్య, వెంకటయ్య, రాజేశ్, వీరయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

వనపర్తి జిల్లా బీజేపీ ఇన్‌చార్జి ప్రతాప్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్

తుర్కయంజాల్: కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు బూత్ లెవల్ కమిటీలు, శక్తి కేంద్రాలు కృషి చేయాలని వనపర్తి జిల్లా ఇన్‌చార్జి బోసుపల్లి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లో మున్సిపాలిటీ అధ్యక్షుడు తూళ్ల నర్సింహగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యవర్గసమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అసెంబ్లీ నియెజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌గౌడ్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ యాదగిరిరెడ్డి, రాష్ట్ర నాయకులు దయానంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బలమైన శక్తిగా తయారుచేద్దాం..

మంచాల: గ్రామాల్లో బీజేపీని బలమైన శక్తిగా తయారుచేయాలని ఆ పార్టీ మండల ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ నిబంధనల ప్రకారం ప్రతి కార్యకర్త నడుచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ భాషయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌చారి, నాయకులు వెంకట్‌రెడ్డి, జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

ఆమనగల్లు: మాడ్గుల మండలం కొల్కులపల్లిలో పునర్నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ పనులు పూర్తి కావస్తున్నాయి. ఆలయంలో ఈ నెల 9 నుంచి 12 వరకు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలునిర్వహించనున్నారు.ఆలయ నిర్మాణానికి ఆదివారం అదే గ్రామానికి చెందిన తిరుపతయ్య, చంద్రమ్మ జ్ఞాపకార్థం శ్రీనివాస్, శ్రీదేవి దంపతులు.. రూ.1.16 లక్షలు, రామ్మోహన్, అరుణ దంపతులు రూ.1లక్ష, దుర్గామాత ఆలయ నిర్మాణానికి రూ.21 వేలు, అరుణ, యశ్వంత్‌కుమార్‌రెడ్డి, అనుదీప్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని సర్పంచ్ అనురాధకు అందించారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఆమనగల్లు: ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని ఆమనగల్లు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నారాయణ తెలిపారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కంట మహేశ్వరస్వామి దేవాలయం, ఎల్లమ్మ దేవాలయం నిర్మాణాలకు గౌడసంఘం నాయకులతో కలిసి ఆదివారం వారు భూమిపూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగిఉండాలని అన్నారు. ఆలయాల నిర్మాణాలకు దాతలు ముందుకురావాలన్నారు. సర్పంచ్ శ్రీపాతి రజిత, ఎంపీటీసీ మంగమ్మ, ఉపసర్పంచ్ శేఖర్‌గౌడ్, గౌడసంఘం నాయకులు బొందయ్యగౌడ్, రాముగౌడ్, బాలయ్యగౌడ్, నారాయణగౌడ్, నర్సింహగౌడ్, గోవింద్‌కొండయ్య, వెంకటయ్య, బాలయ్య, అంజయ్య, జంగమయ్య, శేఖర్, వీరేశ్, శ్రీను, కృష్ణ, తిరుపతిగౌడ్, నాగరాజుగౌడ్, కొండల్, కోటి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

మంచాల: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణం శనివారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రమేష్, శ్రీనివాస్, ఉపసర్పంచ్ జంగయ్య గౌడ్, పాలకవర్గసభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

కడ్తాల్: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

యాచారం: మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద స్వామివారి రథోత్సవం ఆదివారం ఉదయం వైభవంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మల్లేశ్, డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి రథోత్సవంలో పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబు

- రేపటి నుంచి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన ఉత్సవాలు
- ఏర్పాట్లు పూర్తిచేసిన నిర్వాహకులు



రామలింగేశ్వరస్వామి దేవాలయం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్ప కొండపై వెలసిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈనెల 7 నుంచి 9 వరకు రామలింగేశ్వరస్వామి ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో ఆమనగల్లు పట్టణానికి చెందిన రేగట్టి శ్రీలత, శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఆలయం నిర్మించారు. ఆలయంలో 3రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన గురుసిద్ద మణికంఠ శివాచార్య మహాస్వామి, శ్రీశైలంకు చెందిన చంద్రశేఖర శివాచార్య మహాస్వామి, హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ చైర్మన్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి పాల్గొననున్నారు. ఈనెల 7న ఉదయం మహాగణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

విజయవంతం చేయాలి



ప్రతిష్ఠాపన ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నాం. ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం ఉంటుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు రానున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.

– శ్రీనివాస్, ఆలయ నిర్మాణదాత